

మాజీ మంత్రి కేటీఆర్‌కు పూలబొకే ఇస్తున్న కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు

మాజీ మంత్రులకు దసరా శుభాకాంక్షలు

హైదర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): విజయదశమి సందర్భంగా వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారికి పూలబొకే ఇచ్చి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి 22 వరకు చెత్త తరలింపు ప్రత్యేక డ్రైవ్

గచ్చిబౌలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఆయా ప్రాంతాల్లోని చెత్తను వాహనాల్లో తరలిస్తామని అందుకోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఉపకమిషనర్ ముకుందారెడ్డి తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాల మేరకు ఈనెల 16 నుంచి 22వ తేదీ వరకు ఈ స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని విభాగాల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి శుభ్రతపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.

పెంపుడు కుక్కల యజమానులకు హెచ్చరిక

గచ్చిబౌలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ అన్ని సర్కిళ్ల పరిధిలోని కుక్కలు పెంచుకునే యజమానులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని వెస్ట్‌జోన్ వెటర్నరీ డైరెక్టర్ డాక్టర్ జోషఫ్ తెలిపారు. ఇటీవల కుక్కల దాడిలో చిన్నపిల్లలు మృత్యువాత పడటం, పిల్లలు, పెద్దలు కుక్కకాటుకు గురికావడం జరుగుతోందన్నారు. కుక్కలను పెంచుకునే వారు తప్పనిసరిగా లైసెన్స్‌లు తీసుకోవాలని, లేనిచో జీహెచ్ఎంసీ చట్టపరంగా వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని డాక్టర్ జోషఫ్ తెలిపారు. లైసెన్స్ తీసుకోవాల్సిన విధానంపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని పేర్కొన్నారు.

వ్యాయామంతో వెన్ను ఇబ్బందులకు చెక్

న్యూరో స్పైన్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి



హైదరాబాద్ సిటీ, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): వ్యాయామాలు, కొన్ని జాగ్రత్తల ద్వారా వెన్ను సమస్యలకు చెక్‌పెట్టవచ్చునని, వెన్ను ఇబ్బందులపై అవగాహన పెంచుకోవడం చాలా అవసరమని సీనియర్ కన్సల్టెంట్ న్యూరో స్పైన్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రపంచ వెన్నెముక దినోత్సవం సందర్భంగా మాదాపూర్‌లోని మెడికవర్ ఆస్పత్రిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన భంగిమ, క్రమం తప్పకుండా వ్యాయామం, సరైన ఆహారం, సరైన నిద్ర ద్వారా ఆరోగ్యకరమైన వెన్నెముకతో ఉండవచ్చునన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఒకే చోట కూర్చోవడం కాకుండా, అటుఇటు కదలికలు ఉండడం వల్ల వెన్నుముక వ్యాధులను నివారించవచ్చు అన్నారు.



స్వామి ఉత్సవ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న గురుస్వామి ఉరిటి వెంకట్రావ్

ఘనంగా అయ్యప్ప మహాపడిపూజ

చందానగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): చందానగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గురుస్వామి ఉరిటి వెంకట్రావ్ స్వగృహంలో మంగళవారం శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ ఘనంగా నిర్వహించారు. చందానగర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరుకు చెందిన అయ్యప్పదీక్ష మాలధారణ భక్తులు పడిపూజకు తరలివచ్చారు. స్వామి వారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు వెంకట్రావ్ గురుస్వామి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలపించిన అయ్యప్ప పాటలు ఆకట్టుకున్నాయి. అనంతరం స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు.



పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న నాయకులు రాజుయాదవ్, శ్రీనివాస్‌యాదవ్



పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్‌నేత తదితరులు

ఘనంగా ఎమ్మెల్యే గాంధీ జన్మదిన వేడుకలు

- శుభాకాంక్షలు తెలిపిన పలువురు కార్పొరేటర్లు, నాయకులు
- కొండగట్టు, వేములవాడ, కొమురవెల్లి దేవాలయాల్లో పీఏసీ చైర్మన్ ప్రత్యేక పూజలు

పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు మంగళవారం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. కొండగట్టు శ్రీఆంజనేయస్వామి, వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి, కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి దేవాలయాల్లో స్వామివార్లను ఎమ్మెల్యే గాంధీ దర్శించుకుని ప్రత్యేకపూజలు చేశారు. గాంధీ పుట్టిన రోజు సందర్భంగా కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్‌కుమార్‌యాదవ్ తదితరులు

గచ్చిబౌలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజుయాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్‌యాదవ్‌తో ఆయనను నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే అనుచరులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్‌యాదవ్ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినం సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని కొండగట్టు అంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం గాంధీ నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కొండాపూర్ కాంగ్రెస్ నాయకుడు బలరాంయాదవ్ కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదర్‌నగర్ డివిజన్‌లో..

హైదర్‌నగర్: ఎమ్మెల్యే గాంధీ జన్మదిన వేడుకలను హైదర్‌నగర్ డివిజన్‌లో ఘనంగా నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, కాశీనాథ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆయన నివాసంలో పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్‌నేత గజమాలతో సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించారు. ముందుగా కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బోయ కిషన్, జిల్లా వెంకటేష్, భాస్కర్‌రెడ్డి, మహేష్, లాలన్, సాయి, కార్తీక్, నాయకులు పాల్గొన్నారు.

● **మియాపూర్:** పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినం పురస్కరించుకుని మంగళవారం కొండగట్టులోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో ఎమ్మెల్యే సత్యం, కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే గాంధీ జన్మదినం పురస్కరించుకుని పార్టీ నాయకులతో కలిసి ఆయన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయం, కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయవర్గాలు స్వామి శేష వస్త్రాలు, ప్రసాదం, స్వామి చిత్రపటం అందజేశారు.

● **చందానగర్:** చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ జన్మదినం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. చందానగర్ డివిజన్ సీనియర్ నాయకులు గాంధీ నివాసానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయనను గజమాల, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్‌కట్ చేయించారు. కార్యక్రమంలో నాయకులు గురుచరణ్‌దూబే, మల్లేశ్, వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి కేక్ తినిపిస్తున్న పార్టీ సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి



ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న పార్టీ సీనియర్ నాయకుడు బలరాంయాదవ్ తదితరులు



కొండగట్టులోని శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు సత్యం, అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు



కొమురవెల్లి శ్రీమల్లికార్జునస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్లు, నాయకులు

యువశక్తికి సానపెడితే ఉన్నతంగా ఎదుగుతారు

చిక్కడపల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): యువతకు సానపెడితే ఉన్నతంగా ఎదుగుతారని నవభారత్ లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు డా. హిప్నో పద్మకమలాకర్ అన్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్‌కలామ్ జయంతి సందర్భంగా అశోక్‌నగర్‌లోని డా. హిప్నో కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీకేర్ హాల్‌లో నవభారత్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 'యువత సవాళ్లు' అనే అంశంపై ఉచిత సదస్సు మంగళవారం జరిగింది.

ఈ సందర్భంగా పద్మకమలాకర్ మాట్లాడుతూ యువత వజ్రంలాంటివారన్నారు. సమాజంలో మార్పు తేవడంతో పాటు భవిష్యత్ పటిష్టతను ఏర్పాటు చేయడంలో యువత కీలకపాత్ర పోషిస్తారన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు జి.కృష్ణవేణి, పి.స్వరూపరాణి, కె.శోభారాణి, తెలంగాణ ప్రోగ్రెసివ్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రఘు తదితరులు పాల్గొన్నారు.

రెండో అంతస్తుపై నుంచి దూకి మహిళ ఆత్మహత్య

బర్కత్‌పుర, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఓ మహిళ రెండో అంతస్తు భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషాదకర సంఘటన కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిని ఎస్ఐ సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం... నెహ్రూనగర్‌లో నివాసం ఉంటున్న ఫౌజీయాబేగం(35) మొదటి భర్తకు విడాకులు ఇచ్చి రెండో పెళ్లి చేసుకుంది. అతడితో కూడా గొడవలు జరగడంతో విడాకులు ఇచ్చి ఇంటి వద్దనే ఉంటుంది. కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న ఫౌజీయాబేగం జీవితంపై విరక్తి చెంది, మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో తాను నివాసం ఉంటున్న రెండు అంతస్తుల భవనం పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి సోదరుడు మహ్మద్‌షకీల్ కాచిగూడ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికిచేరుకున్న పోలీసులు ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అడ్మిన్ ఎస్ఐ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



కిషోర్ (ఫైల్)

చందానగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సంధ్య తెలిపిన వివరాల ప్రకారం.. బిహార్ రాష్ట్రానికి చెందిన కిషోర్(25) బతుకు దెరువుకోసం నగరానికి వచ్చి చందానగర్ నాగార్జున స్కూల్ సమీపంలో స్నేహితులతో కలిసి నివాసం ఉంటూ నిర్మాణ రంగంలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. కిషోర్ మద్యానికి బానిసయ్యాడు. సోమవారం పనిముగించుకుని రాత్రి ఇంటికి వచ్చాడు. ఇతనితో పాటు ఉండే నలుగురు స్నేహితులు భోజనం చేయడానికి రావాలని అడిగారు. 'మీరు తినండి. నేను తర్వాత తింటా' అని అన్నాడు. అనంతరం 'నేను బయట వరండాలో పడుకుంటా. మీరు ఇంట్లో పడుకోండి' అని కిషోర్ స్నేహితులకు చెప్పాడు. అయితే వరండాకు రక్షణ గోడ లేదు. నిద్రలో రెండో అంతస్తు నుంచి కిందపడటంతో తలకు తీవ్రగాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. దీంతో స్నేహితులు 108కు కాల్ చేయగా వారు వచ్చి పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తంగా మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

- భరత్‌నగర్‌లో ఎంఎంటీఎస్, మెట్రో స్టేషన్లకు అనుసంధానం లేని ఆర్టీసీ
- రైలు దిగాక ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే కిలో మీటర్ నడవాల్సిందే

పక్కనే ఉన్నా అవస్థలు..



ఫతేనగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం భరత్‌నగర్ రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్నప్పటికీ అధికారుల్లో సమన్వయం లోపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. భరత్‌నగర్‌లో మెట్రో, ఎంఎంటీఎస్ దిగి బస్సు ఎక్కలేక, బస్సు దిగి మెట్రో, ఎంఎంటీఎస్ రైళ్లను ఎక్కలేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. భరత్‌నగర్‌లో ఎంఎంటీఎస్, మెట్రో రైలు దిగాక ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే కిలోమీటరు దూరంలో ఉన్న బస్టాప్ వరకు లగేజీలతో నడిచి వెళ్లాల్సిందే. లేదా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి ఉంటుంది. కారిడార్-1 మియాపూర్ - ఎల్‌బీనగర్ (29 కిలో మీటర్ల మార్గం)లో 27 మెట్రో స్టేషన్లు ఉండగా భరత్‌నగర్ ఒక్క స్టేషన్‌కు మాత్రమే బస్సు సౌకర్యం లేక పోవడంతో ప్రయాణికుల అవస్థలు పడుతున్నారు.

భరత్‌నగర్ ఫ్లైఓవర్ మధ్య మెట్రోస్టేషన్

మియాపూర్ నుంచి మూసాపేట్ వరకు ఉన్న స్టేషన్లన్నీ ప్రధాన రహదారి మధ్యలో ఏర్పాటు చేస్తే భరత్‌నగర్ మెట్రో స్టేషన్ మాత్రం ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్, కూరగాయల మార్కెట్, భరత్‌నగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి మధ్యలో ఉంది. ఈ స్టేషన్‌కు అత్యంత సమీపంలో సనత్‌నగర్ స్టేషన్ కూడా ఉంది. ఈ స్టేషన్ మీదుగా వికారాబాద్, తాండూర్, పరిగి, శంకర్‌పల్లి ప్రాంతాలకు రైళ్ల రాకపోకలు సాగుతుండడంతో ఆయా ప్రాంతాల రైతులు పండించిన పంటలు రైలు మార్గం ద్వార ఉదయం 6 గంటలకు వచ్చి భరత్‌నగర్ కూరగాయల మార్కెట్, వివిధ ప్రాంతాల్లో తమ సరుకులు అమ్ముకుని సాయంత్ర ట్రైయిన్‌కు ఇళ్లకు చేరుకుంటారు.

● జీడిమెట్ల, సూరారం, బోయిన్‌పల్లి, బాలానగర్, దీనదయాల్‌నగర్, గూడ్స్‌షెడ్‌రోడ్డు, జింకలవాడ, ప్రభాకర్‌రెడ్డినగర్, అంజయ్యనగర్ తదితర ప్రాంతాల ప్రజలు వయా నర్సాపూర్ చౌరస్తా మీదుగా భరత్‌నగర్ చేరుకుని మెట్రోలో ప్రయాణిస్తుంటే మరి కొందరు ఎంఎంటీఎస్‌ను ఆశ్రయిస్తున్నారు. వికారాబాద్, పరిగి, తాండూర్ ప్రాంతాలలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు సైతం బైకులు, ద్విచక్ర వాహనాలపై వచ్చి భరత్‌నగర్, సనత్‌నగర్ స్టేషన్ల సమీపంలో పార్కు చేసి రైలు మార్గం ద్వార రాకపోకలు సాగిస్తున్నారు. భరత్‌నగర్‌కు అత్యంత సమీపంలోని మూసాపేట జనతానగర్, కైత్లాపూర్ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శ్రీకాకుళం, ఉభయ గోదావరి జిల్లాల సెటిలర్లు ఎక్కువగా భరత్‌నగర్ మెట్రో, ఎంఎంటీఎస్ రైలు మార్గాల ద్వార సికింద్రాబాద్‌కు వెళ్లి అక్కడి నుంచి వారికి సంబంధించిన రైళ్ల ద్వార ఊర్లకు వెళ్తుంటారు. వీరిలో కొందరు ప్రైవేట్ వాహనాలు, క్యాబ్‌లను ఆశ్రయిస్తే మరి కొందరు తమ లగేజీతో నడక ద్వార భరత్‌నగర్‌కు చేరుకుంటున్నారు.



ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్క నుంచి కనిపిస్తున్న మెట్రోస్టేషన్

ఆర్టీసీ బస్సుల అనుసంధానమేదీ..

శివారు ప్రాంతాలైన దుండిగల్, జీడిమెట్ల, సూరారం, షాపూర్‌నగర్, బాలానగర్, ఓల్డుబోయిన్ పల్లి, ప్రాంతాల వారి కోసం భరత్‌నగర్ మెట్రో, ఎంఎంటీఎస్ స్టేషన్‌కు డైరెక్టుగా ఆర్టీసీ బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. భరత్‌నగర్ ఎంఎంటీఎస్ స్టేషన్ ముందున్న ఖాళీస్థలంలో ఆర్టీసీ బస్టాప్ ఏర్పాటు చేస్తే బస్సులు నిలపడానికి ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుంది. ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పిస్తే ఉద్యోగులు, వ్యాపారులు మెట్రో, ఎంఎంటీఎస్ రైళ్లను సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ దిశగా అధికారులు చర్యలు చేపడితే భరత్‌నగర్ మెట్రోస్టేషన్ ప్రజారవాణా వ్యవస్థకు అనుకూలమైన ప్రాంతంగా మరుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



మెట్రో స్టేషన్‌కు పక్కనే ఉన్న భరత్‌నగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్

ప్రజా రవాణాకు భరత్‌నగర్ అనుకూలం



ప్రజారవాణాకు అనుకూలంగా ఉండేది భరత్‌నగర్ ఒక్కటే. భరత్‌నగర్‌లో మెట్రో, ఎంఎంటీఎస్, దూరప్రాంతాలకు వెళ్లేందుకు అత్యంత సమీపంలో సనత్‌నగర్ స్టేషన్ ఉంది. వీటన్నింటినీ అనుసంధానం చేసే విధంగా కూకట్‌పల్లి, జీడిమెట్ల, మేడ్చెల్ డిపోల ఆర్టీసీ అధికారులు చర్యలు చేపడితే భరత్‌నగర్ కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలతో బాలానగర్, ఫతేనగర్, పారిశ్రామిక ప్రాంత ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉంటుంది. కూరగాయల మార్కెట్‌కు వచ్చే మహిళలు ఆర్టీసీని వినియోగించుకుంటారు.

- పటోళ్ల నాగిరెడ్డి, భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

భరత్‌నగర్ పేరుతో రెండు



దేశభక్తి చాటే విధంగా తమ కాలనీకి 1978లో భరత్‌నగర్ కాలనీ అని పేరు పెట్టుకున్నాం. భరత్‌నగర్ పేరుతో ఎంఎంటీఎస్, మెట్రో స్టేషన్లు, భరత్‌నగర్ కూరగాయల మార్కెట్ ఉన్నాయి. కానీ ఇక్కడ ప్రజలు దిగి వెళ్లాలన్నా, ఇక్కడి వారు మరో ప్రాంతానికి వెళ్లాలన్నా బస్సు సౌకర్యం లేదు. ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలి.

- బి.మాణిక్‌రెడ్డి, భరత్‌నగర్‌కాలనీ సీనియర్ సిటిజన్, చార్టర్ సంఘం అధ్యక్షుడు

బస్సులను అనుసంధానం చేయాలి

మెట్రో స్టేషన్‌తోపాటు ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ పక్కపక్కనే ఉన్నాయి. ఈ స్టేషన్‌లలో దిగిన వారు వారి ప్రాంతాలకు వెళ్లాలంటే లగేజీతో నడుచుకుంటూ థియేటర్ల వద్ద ఉన్న బస్టాపు వద్దకు వెళ్ళాల్సివస్తోంది. ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేసిన బస్సులను అనుసంధానం చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

- అశోక్ ముదిరాజ్, భరత్‌నగర్ కాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు

కేటీఆర్‌కు విజయదశమి శుభాకాంక్షలు



విజయదశమి సందర్భంగా వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ మంత్రి సబితా ఇందారెడ్డిని కూడా కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపినట్టు వారు చెప్పారు.

- హైదర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి)

ఘనంగా ఆరెకపూడి గాంధీ జన్మదిన వేడుక

హైదర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

● పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని ఆ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్‌నేత ఆయన నివాసంలో కలిసి గజమాలతో సత్కరించి కేక్‌కట్ చేయించారు. ముందుగా కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బోయ కిషన్, జిల్లా వెంకటేష్, భాస్కర్‌రెడ్డి, మహేష్, లాలన్, సాయి, కార్తీక్‌తో పాటు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న సీనియర్ నాయకులు గణేష్‌నేత తదితరులు

సీఐకి శుభాకాంక్షలు

బాలానగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): బాలానగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహరాజును చిత్తారమ్మబస్తీ డబల్ బెడ్రూం ఇళ్ల సముదాయ సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సంఘం అధ్యక్షుడు శాఖయ్య ఆధ్వర్యంలో సంఘం సభ్యులు శ్యామియల్ సీఐని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

● బాలానగర్ సీఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింహరాజుకు బాలానగర్ మాజీ కార్పొరేటర్ నరేంద్రాచార్య, మైనారిటీ నాయకుడు నసీర్ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



సీఐ నర్సింహరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న సంక్షేమ సంఘం నాయకులు

టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన దినేష్‌కుమార్

టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ మాజీ ప్రధానకార్యదర్శి కొప్పిశెట్టి దినేష్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆ పార్టీ కార్పొరేటర్ కంటెస్టెడ్ అభ్యర్థి గంధం రాజు తదితరులు ఉన్నారు.

- కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 15 (ఆంధ్రజ్యోతి)



అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి



జడ్సీతో సమావేశమైన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 15 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌ను మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయనతో సమావేశమై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పార్కులు, కమ్యూనిటీహాల్స్, గ్రేవ్ యార్డ్స్ పనులను త్వరగా పూర్తిచేసేలా అధికారయంత్రాంగాన్ని ఆదేశించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.

నేటి నుంచి 22 వరకు చెత్త తరలింపు డ్రైవ్

గచ్చిబౌలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఆయా ప్రాంతాల్లోని చెత్తను వాహనాల్లో తరలిస్తామని అందుకోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఉపకమిషనర్ ముకుందారెడ్డి తెలిపారు. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాల మేరకు ఈనెల 16 నుంచి 22వ తేదీ వరకు ఈ స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని విభాగాల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి శుభ్రతపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.

పెంపుడు కుక్కల యజమానులకు హెచ్చరిక

గచ్చిబౌలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ అన్ని సర్కిళ్ల పరిధిలోని కుక్కలు పెంచుకునే యజమానులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని వెస్ట్‌జోన్ వెటర్నరీ డైరెక్టర్ డాక్టర్ జోషఫ్ తెలిపారు. ఇటీవల కుక్కల దాడిలో చిన్న పిల్లలు మృత్యువాత పడటం, పిల్లలు, పెద్దలు కుక్కకాటుకు గురికావడం జరుగుతోందన్నారు. కుక్కలను పెంచుకునే వారు లైసెన్స్‌లు తీసుకోవాలని, లేనిచో జీహెచ్ఎంసీ చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డాక్టర్ జోషఫ్ తెలిపారు. లైసెన్స్ తీసుకోవాల్సిన విధానంపై ప్రచారం చేస్తున్నామని పేర్కొన్నారు.

పక్కనే ఉన్నా అవస్థలే

- భరత్‌నగర్‌లో ఎంఎంటీఎస్, మెట్రో స్టేషన్లకు అనుసంధానం లేని ఆర్టీసీ
- రైలు దిగాక ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే కిలో మీటర్ నడవాల్సిందే
- లగేజీలతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు



ఫ్లైఓవర్ బ్రిడ్జి పక్కనుంచి కనిపిస్తున్న మెట్రో స్టేషన్

కూకట్‌పల్లి నియోజకవర్గం భరత్‌నగర్ రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్నప్పటికీ అధికారుల్లో సమన్వయం లోపిస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

భరత్‌నగర్‌లో మెట్రో, ఎంఎంటీఎస్ దిగి బస్సు ఎక్కలేక, బస్సు దిగి మెట్రో ఎక్కలేని పరిస్థితి నెలకొంది. భరత్‌నగర్‌లో ఎంఎంటీఎస్, మెట్రో రైలు దిగాక ఆర్టీసీ బస్సు ఎక్కాలంటే కిలో మీటరు దూరంలో ఉన్న బస్టాప్ వరకు లగేజీలతో నడిచి వెళ్లాల్సిందే. లేదా ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి ఉంటుంది. కారిడార్-1గా పిలవబడే మియాపూర్ - ఎల్‌బీనగర్ (29 కిలో మీటర్ల మార్గం)లో 27 మెట్రో స్టేషన్లు ఉండగా భరత్‌నగర్ స్టేషన్‌కు మాత్రమే బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

- ఫతేనగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి)

భరత్‌నగర్ ఫ్లైఓవర్ మధ్య మెట్రోస్టేషన్

మియాపూర్ నుంచి మూసాపేట్ వరకు ఉన్న స్టేషన్లన్నీ ప్రధాన రహదారి మధ్యలో ఏర్పాటు చేస్తే భరత్‌నగర్ మెట్రో స్టేషన్ మాత్రం ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్, కూరగాయల మార్కెట్, భరత్‌నగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జికి మధ్యలో ఉంది. ఈ స్టేషన్‌కు అత్యంత సమీపంలో సనత్‌నగర్ స్టేషన్ కూడా ఉంది. ఈ స్టేషన్ మీదుగా వికారాబాద్, తాండూర్, పరిగి, శంకర్‌పల్లి ప్రాంతాలకు రైళ్ల రాకపోకలు సాగుతుండడంతో ఆయా ప్రాంతాల రైతులు పండించిన పంటలు రైలు మార్గం ద్వార ఉదయం 6 గంటలకు వచ్చి భరత్‌నగర్ కూరగాయల మార్కెట్, వివిధ ప్రాంతాల్లో తమ సరుకులు అమ్ముకుని సాయంత్ర ట్రైయిన్‌కు ఇళ్లకు చేరుకుంటారు.

జీడిమెట్ల, సూరారం, బోయిన్‌పల్లి, బాలానగర్, దీనదయాల్‌నగర్, గూడ్స్‌షెడ్‌రోడ్డు, జింకలవాడ, ప్రభాకర్‌రెడ్డినగర్, అంజయ్యనగర్ తదితర ప్రాంతాల ప్రజలు వయా నర్సాపూర్ చౌరస్తా మీదుగా భరత్‌నగర్ చేరుకుని మెట్రోలో ప్రయాణిస్తుంటే మరి కొందరు ఎంఎంటీఎస్‌ను ఆశ్రయిస్తున్నారు. వికారాబాద్, పరిగి, తాండూర్ ప్రాంతాలలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు సైతం బైకులు, ద్విచక్ర వాహనాలపై వచ్చి భరత్‌నగర్, సనత్‌నగర్ స్టేషన్ల సమీపంలో పార్కు చేసి రైలు మార్గం ద్వార రాకపోకలు సాగిస్తున్నారు. భరత్‌నగర్‌కు అత్యంత సమీపంలోని మూసాపేట జనతానగర్, కైత్లాపూర్ ప్రాంతాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శ్రీకాకుళం, ఉభయ గోదావరి జిల్లాల సెటిలర్లు ఎక్కువగా భరత్‌నగర్ మెట్రో, ఎంఎంటీఎస్ రైలు మార్గాల ద్వార సికింద్రాబాద్‌కు వెళ్లి అక్కడి నుంచి వారికి సంబంధించిన రైళ్ల ద్వార ఊర్లకు వెళ్తుంటారు. వీరిలో కొందరు ప్రైవేట్ వాహనాలు, క్యాబ్‌లను ఆశ్రయిస్తే మరి కొందరు తమ లగేజీతో నడక ద్వార భరత్‌నగర్‌కు చేరుకుంటున్నారు.

ప్రయాణికులకు సౌకర్యంగా..

శివారు ప్రాంతాలైన దుండిగల్, జీడిమెట్ల, సూరారం, షాపూర్‌నగర్, బాలానగర్, ఓల్డుబోయిన్‌పల్లి, ప్రాంతాల వారి కోసం భరత్‌నగర్ మెట్రో, ఎంఎంటీఎస్ స్టేషన్‌కు డైరెక్టుగా ఆర్టీసీ బస్సులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు. భరత్‌నగర్ ఎంఎంటీఎస్ స్టేషన్ ముందున్న ఖాళీ స్థలంలో ఆర్టీసీ బస్టాప్ ఏర్పాటు చేస్తే బస్సులు నిలపడానికి ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుంది. ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పిస్తే ఉద్యోగులు, వ్యాపారులు మెట్రో, ఎంఎంటీఎస్ రైలు మార్గాలను సద్వినియోగం చేసుకోవచు. ఈ దిశగా అధికారులు చర్యలు చేపడితే భరత్‌నగర్ మెట్రో స్టేషన్ ప్రజారవాణా వ్యవస్థకు అనుకూలమైన ప్రాంతంగా మరుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.





భరత్‌నగర్ కూరగాయాల మార్కెట్, మెట్రో స్టేషన్‌కు పక్కనే ఉన్న భరత్‌నగర్ ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్

ప్రజా రవాణాకు భరత్‌నగర్ అనుకూలం



ప్రజా రవాణకు అనుకూలంగా ఉండేది భరత్‌నగర్ ఒక్కటే. భరత్‌నగర్‌లో మెట్రో, ఎంఎంటీఎస్, దూర ప్రాంతాలకు వెళ్లేందుకు అత్యంత సమీపంలో సనత్‌నగర్ స్టేషన్ ఉంది. వీటన్నింటినీ అనుసందానం చేసే విధంగా కూకట్‌పల్లి, జీడిమెట్ల, మేడ్చెల్ డిపోల ఆర్టీసీ అధికారులు చర్యలు చేపడితే భరత్‌నగర్ కాలనీ పరిసర ప్రాంతాల ప్రజలతో బాలానగర్, ఫతేనగర్, పారిశ్రామిక ప్రాంత ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉంటుంది. భరత్‌నగర్ కూరగాయల మార్కెట్‌కు వచ్చే మహిళలు ఆర్టీసీ సేవలను వినియోగించుకునే వీలు ఉంటుంది.

- పటోళ్ల నాగిరెడ్డి, భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

భరత్‌నగర్ పేరుతో రెండు



దేశభక్తి చాటే విధంగా తమ కాలనీకి 1978లో భరత్‌నగర్ కాలనీ అని పేరు పెట్టుకున్నాం. భరత్‌నగర్ పేరుతో ఎంఎంటీఎస్, మెట్రో స్టేషన్లు, భరత్‌నగర్ కూరగాయల మార్కెట్ ఉన్నాయి. కానీ ఇక్కడి ప్రజలు దిగి వెళ్లాలన్నా, ఇక్కడి వారు మరో ప్రాంతానికి వెళ్లాలన్నా బస్సు సౌకర్యం లేదు. ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలి.

- బి. మాణిక్‌రెడ్డి, భరత్‌నగర్‌కాలనీ సీనియర్ సిటిజన్, చార్టర్ సంఘం అధ్యక్షుడు

బస్సులను అనుసంధానం చేయాలి

మెట్రో స్టేషన్‌తో పాటు ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ పక్కపక్కనే ఉన్నాయి. ఈ స్టేషన్‌లలో దిగిన వారు వారి ప్రాంతాలకు వెళ్లాలంటే లగేజీతో నడుచుకుంటూ థియేటర్ల వద్ద ఉన్న బస్టాపు వద్దకు వెళ్ళాల్సివస్తోంది. ఎంఎంటీఎస్ స్టేషన్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేసిన బస్సులను అనుసంధానం చేస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది.

- అశోక్ ముదిరాజ్, భరత్‌నగర్ కాలనీ కాంగ్రెస్ అధ్యక్షుడు

ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు కృషి : కొలన్

నిజాంపేట్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై మేయర్ కొలన్ నీలారెడ్డి అధ్యక్షతన కార్పొరేటర్లు, అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. ఇండ్లు లేని నిరుపేదలను ఈ పథకంలో అర్హులుగా చేర్చాల్సిన బాధ్యత ఉందన్నారు. లబ్దిదారులను ఎంపిక చేయడం కోసమే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ఇళ్లు లేని పేద ప్రజలను, లబ్దిదారులుగా ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇంటి స్థలం లేని పేదలను గుర్తించి, స్థలం కేటాయించి, నిర్మాణానికి రూ. 5 లక్షల నిధులు విడుదల చేస్తుందన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు వారంలోపు పూర్తి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ ఇందిరమ్మ కమిటీలో కార్పొరేషన్ పరిధిలోని ఆయా డివిజన్లల్లో చైర్మన్‌గా కార్పొరేటర్, కన్వీనర్‌గా వార్డు అధికారి ఉంటారని, ఈ కమిటీలో స్వయం సహాయక సంఘాల నుంచి ఇద్దరు మహిళలు తప్పని సరిగా ఉండాలన్నారు. ఈ కమిటీల్లో నియమించనున్న ముగ్గురు సభ్యుల్లో బీసీ, ఎస్సీ ఎస్టీ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కమిటీ ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి, వెంకట్రామయ్య, శ్రీరాములు, రవికిరణ్, సుజాత, బాలాజీ నాయక్, ఎం. సుజాత, కో-ఆప్షన్ సభ్యురాలు వాణి, ఎస్ఈ సత్యనారాయణ, మేనేజర్ పవన్‌కుమార్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.



కార్పొరేటర్లు, అధికారులతో సమావేశమైన మేయర్ కొలన్ నీలారెడ్డి

రజక సంఘం ప్రత్యేక పూజలు

బోయిన్‌పల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి సెవెన్ టెంపుల్ రజక సంఘం ఆధ్వర్యంలో చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన హాజరై ప్రత్యే క పూజలు చేశారు. రజక సంఘం దోబీఘాట్ ఏర్పాటుకు జంపన ప్రతాప్ ఎంతో కృషి చేశారని, ఆయనను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో యాదయ్య, నర్సింగ్‌రావు, రాములు, బాల్‌రాజ్, భుజేందర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

దుర్గాదేవి విగ్రహ నిమజ్జనం

బౌద్ధనగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): దేవీ నవరాత్రోత్సవాలు పురస్కరించుకుని వారాసిగూడ ఓల్డ్ పద్మాగ్యాస్ లేన్‌లో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారిని సోమవారం రాత్రి నిమజ్జనానికి తీసుకెళ్లారు. సంజీవపురంలో జైభారత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కనకదుర్గ అమ్మవారిని నిమజ్జనం చేయడానికి నిర్వాహకులు సోమశిలకు తీసుకువెళ్లారు.

అబ్దుల్ కలాంకు నివాళి



అబ్దుల్ కలాం చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

ఫతేనగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా భరత్‌నగర్ కాలనీ గుడ్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. భరత్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి ఆధ్వర్యంలో భరత్‌నగర్ పార్కులో కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు బి.మాణిక్‌రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కే.భిక్షపతి, విజయ్‌కుమార్, బుచ్చిబాబు, శ్రీనివాస్‌రెడ్డి నారాయణ, సుబ్బారెడ్డి, శివరాజ్ యాదవ్, నవీన్, శ్యామలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

శివారు మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి

దుండిగల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): శివారు మున్సిపాలిటీలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీలో పలు కాలనీలకు మంజూరైన రూ.2కోట్ల 26లక్షల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. పదేళ్లలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో శివారు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలంయాదవ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సాయినగర్‌లో పూర్తి కాని నాలా పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్, నాయకులు

నిజాంపేట్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ 21వ డివిజన్‌లో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కాసాని వీరేష్ ముదిరాజ్, స్థానిక కాలనీ వాసులతో కలిసి డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ మంగళవారం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో ఉన్న సమస్యలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, ఓపెన్ నాలా పనులను, గుంతలు పడ్డ రోడ్డులను బాగు చేయించాలని స్థానికులు డిప్యూటీ మేయర్, కాసాని వీరేష్‌ను కోరారు. అనంతరం డిప్యూటీ మేయర్ కార్పొరేషన్ అధికారులను 21డివిజన్‌లో ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ధన్‌రాజ్ యాదవ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఏఈ ప్రవీన్, స్థానికులు పాల్గొన్నారు.

మూసివేసిన కల్వర్టులను తెరిపించాలి



ఆర్కే ట్రాన్స్‌పోర్టు ముందు వర్షం నీటి కారణంగా ఇబ్బందులు పడుతున్న వాహనాలు

షాపూర్‌నగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): చిన్నపాటి వర్షానికే సూరారం ప్రధాన రహదారి జలమయం కావడంతో వాహనదారులు, పాదాచారులు నానా అవస్థలు పడుతున్నారు. సాయిపూజా థియేటర్, ఆర్కేట్రాన్స్‌పోర్ట్స్, మల్లారెడ్డి ఆస్పత్రి వద్ద కల్వర్టులు, తూములు మూసివేయడంతో రోడ్డు జలమయమౌతున్నాయి. గతంలో వర్షం నీరు పక్కనే ఉన్న పొలాల నుంచి వెళ్లి, చెరువుల్లో కలిసేవి. ప్రస్తుతం పొలాలు మాయం కావడంతో భారీ వర్షాలకు ఈ ప్రాంతం ముంపుకు గురవుతుంది. సమస్యను నివారించేందుకు వరదనీరు వెళ్లే కల్వర్టులను మూసి వేయడం వల్ల తరచూ రోడ్డు ముంపుకు గురవుతుంది. సోమ, మంగళవారం కురిసిన వర్షంతో రోడ్డుపై మోకాలు లోతు నీరు నిలవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే అధికారులు, ఎమ్మెల్యే స్పందించి మూసివేసిన కల్వర్టులను తెరిపించడానికి కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ట్రాఫిక్ పోలీస్‌సార్ జరదేఖో..







కేపీహెచ్‌బీ, కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిత్యం పదుల సంఖ్యలో చిన్నచిన్న రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. ప్రధాన చౌరస్తాలు, యూటర్న్‌ల వద్ద అడ్డదిడ్డంగా వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నా ట్రాఫిక్ పోలీసులు తమకేమీపట్టనట్టు వ్యవహరిస్తున్నారు. మంగళవారం ఆయా ప్రాంతాల్లో అడ్డదిడ్డంగా నడపుతున్న వాహనదారులపై ఆంధ్రజ్యోతి ప్రతినిధి కెమెరా బంధించింది. ట్రాఫిక్ పోలీసులు చలాన్లకే పరిమితమవుతారో ట్రాఫిక్ జామ్, ప్రమాదాల నివారణకు కూడా పనిచేస్తారో వేచిచూడాలి.

- కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి)

కాటేస్తున్న కాలుష్యం

- విషవాయువులను గాలిలోకి వదులుతున్న పరిశ్రమలు
- రసాయనాల ఘాటుతో కుత్బుల్లాపూర్‌వాసుల విలవిల
- ప్రాణాలుపోతున్నా పట్టించుకోని పీసీబీ అధికారులు

జీడిమెట్ల, అక్టోబరు15 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలు విచ్చలవిడిగా ప్రాణాంతకమైన విషవాయువులను విడుదల చేస్తున్నాయి. పగలు, రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా గాలిలోకి వదిలేస్తున్న ఈ విష రసాయనాల ఘాటుతో ఊపిరాడక ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రజలు జీవిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమలను నిర్వహిస్తున్న కొందరు పారిశ్రామికవేత్తలు కాలుష్య నియంత్రణ బోర్డు నియమావళిని తుంగలో తొక్కుతూ లాభాపేక్షతో ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. పరిశ్రమలపై నిత్యం నిఘా పెట్టాల్సిన కాలుష్య నియంత్రణ అధికారులు పారిశ్రామికవేత్తల కనుసన్నల్లో పనిచేస్తున్నారన్నా విమర్శలు వినిపిస్తున్నాయి. కాలుష్య కారక పరిశ్రమలను నగర శివార్లకు తరలిస్తామని గత ప్రభుత్వం చేసిన వాగ్దానం గాలిలో కలిసిపోయింది. జీడిమెట్ల పారిశ్రామికవాడలో దాదాపు వంద కెమికల్ కంపెనీలు ఉన్నాయి. వీటిలో బల్క్‌డ్రగ్, ఫార్మా, ఫార్ములేషన్ వంటి పరిశ్రమలు ఉన్నాయి. ప్రపంచంలోని అనేక దేశాలకు జీడిమెట్ల పారిశ్రామికవాడ నుంచి మానవాళి మనుగడకు అవసరమైన మందులను ఉత్పత్తి చేస్తుంటారు. ఈ పరిశ్రమలు తమ ఉత్పత్తులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన నిబంధనలకు లోబడి ఉత్పత్తులను సాగించాల్సి ఉంటుంది. అయితే కొన్ని పరిశ్రమలు పూర్తిగా నిబంధనలను గాలికి వదిలేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ప్రభుత్వ అనుమతులు తీసుకున్న ఉత్పత్తులను ఉత్పత్తి చేయాల్సి ఉంటుంది. కొన్ని పరిశ్రమలు అనుమతి లేని ఉత్పత్తులను కొనసాగిస్తున్నాయి. ఈ విషవాయువులను పీసీబీ ఇచ్చిన నిబంధనల ప్రకారం ప్రత్యేక స్క్రబ్బర్‌లు ఏర్పాటు చేసుకుని వాటిని కంట్రోల్ చేసుకోవాల్సి ఉంటుంది. కోట్ల రూపాయాల ఖర్చు అవుతుండటంతో కొన్ని పరిశ్రమలు ఈ నిబంధనలకు పట్టించుకోకుండా ఇష్టానురాజ్యంగా వ్యవహరిస్తూ విషవాయువులను రాత్రివేళ గాలిలోకి వదిలేస్తున్నాయి. దీంతో కుత్బుల్లాపూర్ ప్రాంతంలోని జీడిమెట్ల, సూరారంకాలనీ, అపురూపాకాలనీ, ఎస్‌ఆర్‌నాయక్‌నగర్, చింతల్, కుత్బుల్లాపూర్, షాపూర్‌నగర్, గాజులరామారం, జగద్గిరిగుట్ట, సాయిబాబానగర్, రామిరెడ్డినగర్, బాచుపల్లి, మల్లంపేట్, దూలపల్లి, కొంపల్లి, నిజాంపేట్, సుభాష్‌నగర్ ప్రాంతాల నివాసితులు విషవాయువుల ఘాటుతో, చిన్నారులు అంతుపట్టని వ్యాధులతో ఆసుపత్రుల పాలవుతున్నారు. వృదులు కాళ్లనొప్పులతోను ఇబ్బందులు పడుతున్నారు. దీనంతటికి కారణం ఈ విషవాయువులేనని పలు నివేదికల్లో వెల్లడైంది. ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని జీడిమెట్ల పారిశ్రామికవాడలో విచ్చలవిడిగా నడుస్తున్న కెమికల్ కంపెనీలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.


గాలిలోకి విషవాయువులు వదులుతున్న పరిశ్రమలు



ఫిర్యాదు చేసినా పట్టించుకోని పీసీబీ అధికారులు

జీడిమెట్ల పారిశ్రామికవాడలో రసాయన ఘాటుతో నిత్యం ఇబ్బంది పడుతున్న ప్రజలు కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసినా ఏమాత్రం చలనం ఉండటం లేదు. గతంలో చింతల్‌లో పీసీబీ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే కొంత సమయం కేటాయించి పట్టించుకునేవారు. ఈ కార్యాలయాన్ని బేగంపేట్ కంట్రీ క్లబ్ సమీపంలోకి మార్చడంతో ఫిర్యాదు చేసినా ఫలితం ఉండటం లేదని స్థానికులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని ఈ కార్యాలయాన్ని జీడిమెట్లకు మార్చాలని కోరుతున్నారు. అదే విధంగా విషవాయువులను కొలిచే యంత్రాలను ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది.

విషవాయువులుతో చచ్చిపోతున్నాం



జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలు రాత్రివేళ వదులుతున్న విషవాయువులతో తీవ్ర ఇబ్బందులుపడుతున్నాం. రాత్రి 8గంటలు దాటితే కాలనీ, బస్తీలలో పొగమంచులా వాయువులు కమ్ముకుంటున్నాయి. ఈ వాయువులు పీల్చి అనేక మంది రోగాల బారిననపడుతున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకుని రసాయన పరిశ్రమలను మూసివేయాలి.

- గుబ్బల లక్ష్మీనారాయణ, ఎస్‌ఆర్ నాయక్‌నగర్

నిత్యం నిఘా కొనసాగుతుంది

జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలపై నిత్యం నిఘా కొనసాగుతుంది. నిబంధనలు పాటించని పరిశ్రమలకు నోటీసులు జారీచేసి చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ నిబంధనలు పాటించని పరిశ్రమలను మూసివేయడానికి కూడా వెనకడుగు వేసేదే లేదు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాం.

- రాజేందర్, కాలుష్య నియంత్రణా బోర్డు, ఈఈ



సీఎంకు దసరా శుభాకాంక్షలు

విజయదశమి పండుగ సందర్భంగా ముఖ్యమంత్రిని ఆయన కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొంగునూరి శ్రీనివాసరెడ్డి.



అబ్దుల్ కలాంకు నివాళి

దివంగత మాజీ రాష్ట్రపతి, మిసైల్‌మ్యాన్‌గా పేరుగాంచిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రధానకార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి గాజులరామారం ప్రధాన రహదారిలోని సంజయ్‌గాంధీ నగర్‌లోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

- షాపూర్‌నగర్(ఆంధ్రజ్యోతి)

పారిశుధ్య పనుల నిర్వహణపై కమిషనర్ ఆగ్రహం

కుత్బుల్లాపూర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): గాజులరామారం సర్కిల్ పరిధిలో పారిశుధ్య నిర్వాహణ అస్తవ్యస్థంగా ఉందని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్ అధికారులపై మండిపడ్డారు. మంగళవారం ఆయన సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఉషాముళ్లపూడి ఆసుపత్రి, ఉషోదయ కాలనీ, నెహ్రూనగర్ శ్మశానవాటిక, చంద్రగిరినగర్, చింతల్, జగద్గిరిగుట్ట పైప్‌లైన్ రోడ్డులలో పర్యటించి అక్కడ తొలగించిన చెత్త పాయింట్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీ మల్లారెడ్డి, ఏఎంహెచ్‌ఓ మమత, రాంకీ సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


అధికారుల పనితీరుపై మండిపడుతున్న జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్

శివారు మున్సిపాలిటీలను అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): శివారు మున్సిపాలిటీలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీలో పలు కాలనీలకు మంజూరైన రూ.2కోట్ల 26లక్షల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో శివారు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్నా శ్రీశైలం యాదవ్, కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, వసంత లక్ష్మణ్‌గౌడ్, చింతల రవీందర్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి, డీఈ నరేష్, ఇన్‌చార్జ్ ఏఈ ప్రవీన్, నాయకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు కృషి : కొలన్


కార్పొరేటర్లు, అధికారులతో సమావేశమైన మేయర్ కొలన్ నీలారెడ్డి

నిజాంపేట్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుపై మేయర్ కొలన్ నీలారెడ్డి అధ్యక్షతన కార్పొరేటర్లు, అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిదన్నారు. ఇండ్లు లేని నిరుపేదలను ఈ పథకంలో అర్హులుగా చేర్చాల్సిన బాధ్యత ఉందన్నారు. లబ్దిదారులను ఎంపిక చేయడం కోసమే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయాలనే కృతనిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ఇళ్లు లేని పేద ప్రజలను లబ్దిదారులుగా ఎంపిక చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు మంజూరు చేస్తుందన్నారు. ఇంటి స్థలం లేని పేదలను గుర్తించి, స్థలం కేటాయించి, నిర్మాణానికి రూ.5 లక్షల నిధులు విడుదల చేస్తుందన్నారు. ఈ మేరకు కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు వారంలోపు పూర్తి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ ఇందిరమ్మ కమిటీలో కార్పొరేషన్ పరిధిలోని ఆయా డివిజన్‌ల్లో చైర్మన్‌గా కార్పొరేటర్, కన్వీనర్‌గా వార్డు అధికారి ఉంటారని, ఈ కమిటీలో స్వయం సహాయక సంఘాల నుంచి ఇద్దరు మహిళలు తప్పని సరిగా ఉండాలన్నారు. ఈ కమిటీల్లో నియమించనున్న ముగ్గురు సభ్యుల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల నుంచి ఒక్కొక్కరు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కమిటీ ద్వారానే లబ్దిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి, వెంకట్రామయ్య, శ్రీరాములు, రవికిరణ్, సుజాత, బాలాజీ నాయక్, ఎం.సుజాత, కో-ఆప్షన్ సభ్యురాలు వాణి, ఎస్‌ఈ సత్యనారాయణ, మేనేజర్ పవన్‌కుమార్, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

పగలే వెలుగులు

షాపూర్‌నగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల వీధిలైట్లు పగటిపూట వెలుగుతున్నాయి. గాజులరామారం డివిజన్, హెచ్‌ఏఎల్ కాలనీలో గత వారం రోజులుగా పగటి పూట వీధి లైట్లు వెలుగుతున్నాయి. ఈ ప్రాంతంలో ఒక్కోరోజు రాత్రి వేళ లైట్లు వెలగని దుస్థితి నెలకొంది. విద్యుత్‌ను ఆదా చేసేలా అధికారులు, లైన్‌మన్‌లు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.


హెచ్‌ఏఎల్ కాలనీ 4వ రోడ్డులో పగలే వెలుగుతున్న వీధి లైట్లు

ప్రభుత్వ పాఠశాలలకు రక్షణ కరువు

- వైర్లు, బోర్డులు, ఫ్యాన్‌లు దొంగిలించుకు పోయిన దొంగలు
- వాచ్‌మన్‌ను నియమించాలని వేడుకోలు

జీడిమెట్ల,అక్టోబరు15(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు రక్షణ కరువైంది. పాఠశాలలకు కాపలాదారులు లేకపోవడంతో గుర్తు తెలియని దొంగలు, ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ప్రగల్భాలు పలికిన ప్రజా ప్రతినిధులు కనీసం ఈ పాఠశాల గురించి పట్టించుకోకపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొంతకాలంగా గుర్తు తెలియని దొంగలు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. తరగతి గదుల తాళాలు పగలగొట్టి గదుల్లోని విద్యుత్ వైర్లు, ఫ్యాన్లు, స్విచ్‌బోర్డులు దొంగిలించుకుపోతున్నారు. గతంలో షాపూర్‌నగర్, సుభాష్‌నగర్, సూరారం, చింతల్ గాజులరామారం ప్రభుత్వ పాఠశాలలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తులు తాజాగా సోమవారం రాత్రి కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో దొంగతనం చేశారు. పాఠశాలలోని అన్ని బోర్డుల వైర్లు దొంగిలించుకుపోయారు. ఈ విషయాన్ని పాఠశాల హెడ్‌మాస్టర్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా, తప్పకుండా పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ప్రధానంగా పోలీసుల వైఫల్యంతోనే దొంగలు రెచ్చిపోతున్నారని, గతంలో కూడా అనేకసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కోరుతున్నారు.


ధ్వంసమైన స్విచ్ బోర్డులు

తక్షణం చర్యలు అవసరం

గత కొంతకాలంగా ప్రభుత్వ పాఠశాలలను టార్గెట్ చేసుకుని దొంగతనాలు జరుగుతున్నాయి. కుత్బుల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో దొంగలు పడి వైర్లు, విద్యుత్ బోర్డులు, ఫ్యాన్‌లు దొంగిలించుకుపోయారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రక్షణచర్యలు తీసుకోవాలి.


ప్రధానోపాధ్యాయుడు సింగ్

ప్రజా సమస్యలను పరిష్కరిస్తా : డిప్యూటీ మేయర్


పూర్తి కాని నాలా పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, కాసాని వీరేష్

నిజాంపేట్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్ 21వ డివిజన్‌లో ప్రజా సమస్యలపై బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కాసాని వీరేష్ ముదిరాజ్, స్థానిక కాలనీ వాసులతో కలిసి డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్ మంగళవారం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో ఉన్న సమస్యలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, ఓపెన్ నాలా పనులను, గుంతలు పడ్డ రోడ్డులను బాగు చేయించాలని స్థానికులు డిప్యూటీ మేయర్, కాసాని వీరేష్‌ను విన్నవించారు. అనంతరం డిప్యూటీ మేయర్ కార్పొరేషన్ అధికారులను 21 డివిజన్‌లో ఉన్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధన్‌రాజ్ యాదవ్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు ఏఈ ప్రవీన్, స్థానిక ప్రజలు ఉన్నారు.

మూసివేసిన కల్వర్టులను తెరిపించాలి

షాపూర్‌నగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): చిన్నపాటి వర్షానికే సూరారం ప్రధాన రహదారి జలమయం కావడంతో వాహనదారులు, పాదాచారులు నానా అవస్థలు పడుతున్నారు. సాయిపూజా థియేటర్, ఆర్కేట్రాన్స్‌పోర్టు, మల్లారెడ్డి ఆస్పత్రి వద్ద కల్వర్టులు, తూములు మూసి వేయడంతో రోడ్లు జలమయమౌతున్నాయి. గతంలో వర్షంనీరు పక్కనే ఉన్న పొలాల నుంచి వెళ్లి, చెరువుల్లో కలిసేవి. ప్రస్తుతం పొలాలు మాయంకావడంతో భారీ వర్షాలకు ఈ ప్రాంతం ముంపుకు గురవుతుంది. సమస్యను నివారించేందుకు వరదనీరు వెళ్లే కల్వర్టులను మూసివేయడం వల్ల తరచూ రోడ్డు ముంపుకు గురవుతుంది. సోమ, మంగళవారం కురిసిన వర్షంతో రోడ్డుపై మోకాలు లోతు నీరు నిలవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. తక్షణమే అధికారులు, ఎమ్మెల్యే స్పందించి మూసివేసిన కల్వర్టులను తెరిపించడానికి కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.


ఆర్కే ట్రాన్స్‌పోర్టు ముందు వర్షంనీళ్లు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

కేటీఆర్‌కు విజయదశమి శుభాకాంక్షలు



విజయదశమి సందర్భంగా వివేకానందనగర్ కార్పొరేటర్ రోజాదేవి, మాజీ కార్పొరేటర్ రంగారావు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మాజీ మంత్రి సబితా ఇందారెడ్డిని కూడా కలిసి పండగ శుభాకాంక్షలు తెలిపినట్లు వారు చెప్పారు.

- హైదర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి)

పేదల ఆరోగ్యమే లక్ష్యం

షాపూర్‌నగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): పేదల పెన్నిధిగా పేరొందిన డాక్టర్ జనార్ధన్‌రావు దగ్గరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం, రోడామేస్త్రీనగర్‌లో శివ ఆస్పత్రికి పేషెంట్ల రద్దీ పెరుగుతోంది. ఈ విషయమై పేషెంట్లను ఆరా తీయగా పెద్ద ఆస్పత్రికి వెళితే వేలకు వేలు ఖర్చు అవుతుందని, ఈ ఆస్పత్రిలో అతి తక్కువ ఖర్చుతోనే ఆరోగ్యం కుదుటపడుతుందని తెలిపారు. దీనిపై డాక్టర్ జనార్ధన్‌రావును వివరణ కోరగా తాను నిరుపేద కుటుంబం నుంచి వచ్చానని, పేదలకు, మధ్య తరగతి వారికి అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పేదల ఆరోగ్యమే లక్ష్యంగా కొన్ని సంవత్సరాల నుంచి వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు.


డాక్టర్ జనార్ధన్‌రావు


ఆస్పత్రికి వచ్చిన పేషెంట్లు

ఘనంగా అరెకపూడి గాంధీ జన్మదిన వేడుక

హైదర్‌నగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, కాశినాథ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని ఆ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గణేష్‌నేత ఆయన నివాసంలో కలిసి గజమాలతో సత్కరించి కేక్‌కట్ చేయించారు. ముందుగా కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్‌తో కలిసి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు బోయ కిషన్, జిల్లా వెంకటేష్, భాస్కర్‌రెడ్డి, మహేష్, లాలన్, సాయి, కార్తీక్‌తో పాటు డివిజన్ నాయకులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్


ఎమ్మెల్యే గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న సీనియర్ నాయకులు గణేష్‌నేత తదితరులు

రజక సంఘం ప్రత్యేక పూజలు

బోయిన్‌పల్లి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): బోయిన్‌పల్లి సెవెన్ టెంపుల్ రజక సంఘం ఆధ్వర్యంలో చిన్నతోకట్ట కట్టమైసమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన హాజరై ప్రత్యే క పూజలు చేశారు. రజక సంఘం దోబీఘాట్ ఏర్పాటుకు జంపన ప్రతాప్ ఎంతో కృషి చేశారని, ఆయనను శాలువతో సత్కరించారు.

దుర్గాదేవి విగ్రహ నిమజ్జనం

బౌద్ధనగర్, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): దేవీ నవరాత్రోత్సవాలు పురస్కరించుకుని వారాసిగూడ ఓల్డ్ పద్మాగ్యాస్ లేన్‌లో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారిని సోమవారం రాత్రి నిమజ్జనానికి తీసుకెళ్లారు. సంజీవపురంలో జైభారత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో కనకదుర్గ అమ్మవారిని నిమజ్జనం చేయడానికి నిర్వాహకులు సోమశిలకు తీసుకువెళ్లారు.

నిధులు కేటాయించాలి

కేపీహెచ్‌బీకాలనీ, అక్టోబర్ 15 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్‌ను మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయనతో సమావేశమై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పార్కులు, కమ్యూనిటీహాల్స్, గ్రేవ్ యార్డ్స్ పనులను త్వరగా పూర్తిచేసేలా అధికార యంత్రాంగాన్ని ఆదేశించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్‌గౌడ్ పాల్గొన్నారు.

నేటి నుంచి 22 వరకు చెత్త తరలింపు డ్రైవ్

గచ్చిబౌలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో ఆయా ప్రాంతాల్లోని చెత్తను వాహనాల్లో తరలిస్తామని అందుకోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఉపకమిషనర్ ముకుందారెడ్డి తెలిపారు. జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఆదేశాల మేరకు ఈనెల 16 నుంచి 22వ తేదీ వరకు ఈ స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని విభాగాల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ వెళ్లి శుభ్రతపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు.

పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలి

గచ్చిబౌలి, అక్టోబరు 15 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ అన్ని సర్కిళ్ల పరిధిలోని కుక్కలు పెంచుకునే యజమానులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని వెస్ట్‌జోన్ వెటర్నరీ డైరెక్టర్ డాక్టర్ జోషప్ తెలిపారు. ఇటీవల కుక్కల దాడిలో చిన్న పిల్లలు మృత్యువాత పడటం, పిల్లలు, పెద్దలు కుక్కకాటుకు గురికావడం జరుగుతోందన్నారు. కుక్కలను పెంచుకునే వారు లైసెన్స్‌లు తీసుకోవాలని, లేనిచో జీహెచ్‌ఎంసీ చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని డాక్టర్ జోషప్ తెలిపారు. లైసెన్స్ తీసుకోవాల్సిన విధానంపై ప్రచారం చేస్తున్నామని పేర్కొన్నారు.